గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిగా కాపీ	9 పైసలు
ఆదివారం పేపర్	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

గోలకొండ పత్రిక

Regd. No. H 92

సంపాదకులు: ఎస్. పురోత్తమరెడ్డి, ఎం. ఏ

101992

బోదకాలు వ్యాధికి శస్త్ర చికిత్స

బొంబాయి, జులై 18

భారతీయ సైంటిస్టు వి. మూర్తికి గల బోదకాలు వ్యాధికి సోవియట్ యూనియన్ నర్గస్ డా. అలెగ్జి లోస్కోక్ విజయవంతంగా శస్త్ర చికిత్స జరిపారు.

బోద వ్యాధికల కాళ్ళమంది ఈ శస్త్ర చికిత్సలో 80 కిలో గ్రాముల సెల్యులర్ టిష్యూలు తీసివేయబడినవి. ఈ నర్గస్ ఇప్పటి వరకు 160 మంది బోద వ్యాధి గ్రస్తులకు చికిత్సచేశారు

సంపుటి 9 సంచిక: 178 ** హైదరాబాదు గురువారం 14-7-1966 ** 4 పేజీలు 7 పైసలు

శ్రీ ఎ. సి. పోర్టుఫోలియోను ముఖ్యమంత్రి తీసుకోవచ్చునా ?

వాస్తవం కావచ్చునని శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధానం

హైదరాబాదు, జులై 18

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి నిర్వహిస్తున్న కిటి పాడుదలశాఖ పోర్టుఫోలియోను ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి స్వయంగా నిర్వహించవచ్చునా అనే ప్రశ్న నేడు శాసనసభలో ఉదయించినది.

ఆ శాఖ పోర్టుఫోలియోను ముఖ్యమంత్రి తీసుకోవచ్చునని ఒక తెలుగు పత్రిక చేసిన ప్రకటనను శ్రీ పి. రాజగోపాల నాయుడు (సత్తుపల్లి) ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

"ఆ వార్త ఆసరాగా ఏరాధారం శాసనసభకు చెప్పవలసిన" ముఖ్యమంత్రి అడిగారు.

ముఖ్యమంత్రి ఈ విషయంలో స్పష్టంగా ప్రకటించాలని సభ్యులు పట్టుబట్టగా స్పీకర్ శ్రీ బి. సంజీవరెడ్డి హెచ్చరిస్తూ సభ్యులు తమకు తోచిన విధంగా అర్థంచేసుకోవచ్చునని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గములో ముఖ్యమైన మార్పులు రాగల అవకాశాలున్నాయని గత కొన్ని రోజులుగా పత్రికలలో రాజధానిలో రాజకీయ వర్గాలలో ఊహాగానాలు జరుగుతున్నాయి.

కేంద్ర మంత్రులు శ్రీ ఎస్. నిజలింగప్ప, శ్రీ డి. సంజీవయ్యలమధ్య జరిగిన ఒప్పందంవల్ల ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి, శ్రీ నిజలింగప్పకి మధ్య విభేదాలు ఉత్పన్నమైనాయని, తత్ఫలితంగా మంత్రివర్గంలో మార్పులు రాగలవని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

పై కేంద్ర మంత్రులమధ్య ఒప్పందము కుదిర్చిన శ్రేయస్సు రాష్ట్ర మంత్రులు శ్రీ ఎస్. సుబ్బారెడ్డి, శ్రీ యస్. రామచంద్రారెడ్డి లభించింది.

భారత్-పాక్ మధ్య తాత్కాలిక చర్చలు ప్రతిపాదన

న్యూఢిల్లీ, జులై 18

కాశ్మీరు ఒప్పందం అమలు జరిపే విషయంలో చర్చలు జరిపేందుకు త్వరలో భారత-పాకిస్తాన్ అధికారుల సమావేశం మంత్రిత్వస్థాయిలో ఏర్పాటుచేయాలని భారత్ పాకిస్తానును కోరింది.

ఈ సమావేశానికి సంబంధించి ఇండియా-పాకిస్తాన్ ఉమ్మడి ప్రకటన సత్యుత్తరాలు జరుగవచ్చును ఈవిషయమై భారత్ ఏకేడీ నిర్ణయించలేదు సమావేశంలోని నిర్ణయాలను పాకిస్తాన్ కు తెలియచేయ జరిగినాయి.

సమావేశంలో జరుగబోవు చర్చల గూర్చి ముందు దరఖాస్తులేని వుండవని విషయంపై చర్చలు జరుగవచ్చునని భారత్ పేర్కొన్నది.

హిందీ పండితుల నియామకానికి కేంద్ర సహాయము

హైదరాబాదు, జులై 18

ప్రథమ, ద్వితీయ గ్రేడ్ల హిందీ పండితులను ప్రభుత్వేతర పాఠశాలకు విద్యాలయాల్లో నియమించుటకు రాష్ట్ర విద్యాశాఖ అనుమతించిది ఇందుకు 1966-67వ సంవత్సరములో 20 35,648 రూపాయల ఖర్చవుతుంది.

ఈఖర్చునంతటిని కేంద్ర ప్రభుత్వం గ్రాంటుగా ఇస్తుంది.

దక్షిణ భారత భాషలలోకి హిందీ సాహిత్య అనువాదం

భోపాల్, జులై 18

వివిధ సాహిత్య గ్రంథాలను హిందీలోనుండి, దక్షిణ భారత భాషలలోనికి, దక్షిణ భారతీయ భాషలలోని గ్రంథాలను హిందీలోనికి అనువదించి చేయాలని మధ్యప్రదేశ్ సాహిత్య పరిషత్ నిర్ణయించింది.

జాతీయ సమైక్యత కవచరమని ఈ సంస్థ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.

అఫ్ఘాన్ రాజుతో డాక్టర్ జాకిర్ హుసేన్

కాబూల్, జులై 18

ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్, కాబూలులో అఫ్గనిస్థాన్ రాజు, మహమ్మద్ జహీర్ షాను కలుసుకున్నారు. అయనతోపాటు విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉపరాష్ట్రపతి మొన్నటి కాలాన్ని కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఉదయం కాలం అన్నపూర్ణ శంకర్ స్థానపై చేశారు ధువు మార్షల్ షా వలీఖాన్ గూర్చి. వెళ్ళి కలుసుకున్నారు. తరువాత కాబూల్ మ్యూజియమును సందర్శించారు కాబూలులోని భారతీయుల సంఘం జరిపిన ఆతిథ్యసభకు హాజరయినారు. ఉపరాష్ట్రపతి గౌరవార్థం ఆఫ్ఘన్ భారత మైత్రీసంఘం వారు, సుదరమయిన "ఎఫ్కుక్" ఉద్యానవనంలో విందు జరిపారు. ఆఫ్ఘన్ మంత్రివర్గ సభ్యులూ, ఉన్నత అధికారులూ, విద్యావేత్తలూ పత్రికా ప్రతినిధులూ ఇంకా అనేక మంది ప్రముఖ పౌరులూ ఈ విందుకు హాజరయినారు

ఈ సంఘం అధ్యక్షుడు సమర్పించిన పూర్వగత పత్రానికి సమాధానమిస్తూ డాక్టర్ జాకిర్ హుసేన్ ఆఫ్ఘన్-భారత దేశాల మధ్య అనాదిగా ఉన్న స్నేహ సంబంధాలు భారత దేశం స్వాతంత్ర్యాన్ని గడించుకున్నప్పటి నుండి లగాయతు దృఢతరమయినాయన్నారు. మన ఉభయ దేశాలు కూడా, ప్రజల జీవన ప్రమాణాలను పెంచడంలోనూ, ఆరోగ్యాన్ని అజ్ఞానాన్ని నిర్మూలించడంలోనూ నిమగ్నమై ఉన్నాయన్నారు. మన ఉమ్మడి కర్తవ్యమయిన సాంఘిక ఆర్థిక అభివృద్ధి సాధనలో, ఇకముందు కూడా భారతదేశం చురుకుగా పాల్గొంటూ ఉండగలదని హామీ ఇచ్చారు

అంతకుముందు, నగరంలోని భారతీయులు సమావేశంలో మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి, ఆఫ్ఘనిస్తాన్ ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరిస్తూ, తమమాతృదేశ నిర్మాణానికి పాటుపడవలసిందిగా ఉద్బోధించారు. కాబూలులో, అఫ్ఘనులూ భారతీయులూ పరస్పరం ఎంతో సఖ్యతతో మెలగుచున్నారని తెలుసుకుని సంతోషిస్తున్నారన్నారు ఉపరాష్ట్రపతి.

జంట నగరాలలోని ప్రభుత్వ ఉద్యోగులకు

రు. 23 లక్షల మేరకు కాంపెన్సేటరీ అలవెన్సు ఇవ్వడం

హైదరాబాదు, జులై 18

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆర్థికమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నేడు శాసనసభలో జంట నగరాలలో పనిచేసే ఎస్. జి. ఓలు ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు యిచ్చే విటీ కాంపెన్సేటరీ అలవెన్సు గూర్చి ప్రభుత్వము ఉత్తరువు జారీచేస్తున్నదని తెలిపారు.

శ్రీ టి. ఆర్. శర్మ (ఎస్ఎస్. పి.) అడుగగా ఆర్థిక మంత్రి ఈ అలవెన్సుపై ప్రభుత్వానికి రు 23 లక్షలు ఖర్చు అగగలదన్నారు.

ఈ కంపెన్సేటరీ అలవెన్సు గూర్చి ప్రభుత్వోద్యోగులకు రు 89 లోపు నెలసరి వేతనములవారికి 4 రూపాయలు నెలసరి రు. 90 నుండి 149 వేతనములవారికి 5 రూపాయలు, నెలసరి రు. 150 నుండి రు. 899 వేతనము కలవారికి 6 రూపాయలు. నెలసరి రు.4. వరలనుండి రు 6 వందల వరకు వేతనము కలవారికి రు. 8 లభిస్తున్నాయి.

పి. సి. సి. లో ముఖ్యమంత్రి బలం

హైదరాబాద్, జులై 18

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధికారిక నివాస గృహములో గత రాత్రి వారి అనుయాయుల సమావేశము జరిగింది. దీనికి పి. సి. సి. సభ్యులు. శాసనసభ్యులు ఇతరులు హాజరయినారు.

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీయొక్క 318 మంది సభ్యులలో దాదాపు 201 మంది ముఖ్యమంత్రిని బలపరుస్తున్నారని తెలుస్తున్నది.

మహారాష్ట్రలోనే ఎ. ఐ. సి. సి. సమావేశం

బొంబాయి, జులై 18

ఈసారి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశం కేరళలో జరపాలని కేరళ ప్రదేశ్ కాంగ్రెసు ఆహ్వానించినదనీ, అయితే ఎ.ఐ.సి.సి సమావేశం బొంబాయిలో జరుగుతుందని కేరళలో పర్యటించి వచ్చిన కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యుడు శ్రీ అతుల్యఘోష్ నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధులతో అన్నారు.

కేరళలో ఎ.ఐ.సి.సి. సమావేశము జరిపే విషయమై కాంగ్రెసు అధ్యక్షుని తో కేరళ కాంగ్రెసు నాయకులు కలవనున్నారని కూడా శ్రీ ఘోష్ చెప్పారు.

శ్రీ ఆవుల సాంబశివరావు

హైదరాబాద్, జులై 18

శ్రీ ఆవుల సాంబశివరావు శాస్త్రికి ప్రభుత్వపు రెండవ స్థిరదరుగాయమించబడినారు

శ్రీ ఎ. గంగాధరరావు శ్రీ. జయకృష్ణారెడ్డి అడిషనల్ సర్జన్ ప్రత్యేక డ్యూటీలు నియమించబడినారు.

అధికార తీర్మానానికు శాసనసభ ఆమోదం

కొత్తబిల్లు ప్రతిపాదన: సభాసమావేశం వాయిదా

హైదరాబాదు, జులై 18

ఆంధ్రశాసనసభ సమావేశాలు నేటితో ముగిశాయి.

ఆఖరిరోజు సమావేశములో మయి నూరుకు చెందిన అధికారుల భూమిని అప్పగించుటకు సంబంధించిన బిల్లునూ ప్రవేశపెట్టుటకు శాసనసభ ఇన్స్పెక్టర్ల నర్వీసుకు చెందిన మరొక బిల్లునూ పార్లమెంటుతో ప్రవేశపెట్టుటకు అనుమతిస్తూ ప్రతిపాదించి తీర్మానాలను శాసనసభ ఆమోదించినది.

మొదటితీర్మానాన్ని ముఖ్యమంత్రి ప్రతిపాదించారు.

కోలారు జిల్లాలోని బాగేపల్లి గ్రామానికి చెందిన ఐదెకరాల మూడు గుంటల భూమిని ఆంధ్రకు కలుపుకున్నారు

రెండవతీర్మానాన్ని ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ కోదండరామ ప్రసాద్ ప్రతిపాదించారు. ఆంధ్రరాష్ట్రంలోనూ శాసనసభ ఇన్స్పెక్టర్ల నియామకము ఒక జాతీయస్థాయిలో జరుగుచున్నదని ఆ పదవుల్లోకి రాష్ట్రప్రభుత్వం ఆమోదించింది. దీనికి సంబంధించిన బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టుటకు శాసనసభ అనుమతించింది.

పరిపాలనా సంస్కరణల సంఘం వేదికపై చర్చ కూడా ఈ సమావేశం చర్చించవలసివుంది కాని కాలవ్యవధి లేక చర్చను వచ్చే సమావేశానికి వాయిదా వేశారు.

ఇంతకు ముందు, అటవీ బిల్లును చర్చించి సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపుతూ తీర్మానించారు. రాష్ట్రానికంతటికీ ఒకే నిబంధన ఉండాలన్న తలంపుతో ఈ బిల్లును రూపొందించారు.

రెండు కొత్త బిల్లులను కూడా ఇదే సమావేశంలో ప్రతిపాదించారు. ఒకటి హైదరాబాదు సంగుబోర్డు చట్టాన్ని సవరించే, రెండవది హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ చట్టాన్ని సవరించేది.

కార్పొరేషన్ ప్రాంతంలోని శాసనసభ్యులూ పార్లమెంటు సభ్యులూ కార్పొరేషన్ ఎక్స్ఫిషియో సభ్యులుగా చేయుటకూ, అధికారదుర్వినియోగ నేరం మీద కార్పొరేషన్ ను ప్రభుత్వం రద్దుచేయుటకు సవరణ బిల్లు వీటిలో కలిపివున్నది.

1వ తరగతి నగరాల విస్తరణకు సమగ్ర పథకాలు

ఖర్చు యాభైశాతం కేంద్రం సహాయంగా ఇవ్వాలని సంకల్పం

న్యూఢిల్లీ, జులై 18

1వ తరగతి నగరాల విస్తరణకు సంబంధించిన సమగ్ర పథకాలను రూపొందించవలసియున్నది. ఖర్చు యాభైశాతం రాష్ట్రప్రభుత్వాలకు సహాయముగా ఇవ్వవలసి, కేంద్రప్రభుత్వం నిర్ణయించాలనీ, పట్టణాభివృద్ధి వ్యవహారాల మంత్రిత్వశాఖ సంకల్పించింది.

త్వరితగతిగా పెరిగిపోయే పూచలనుగల రెండవ తరగతి నగరాలనూ, విశాల యాత్రాస్థలాలనూ ప్రాముఖ్యగల ఊళ్ళనూ, విశ్వవిద్యాలయాలు ఉన్న పట్టణాలనూ, యాత్రాస్థలాలు మొదలయిన ఊళ్ళనూ, సమగ్ర పథకాలు రూపొందించే జాబితాలో చేరుస్తారు మహానగరాల పరిసర ప్రదేశాల, దేశాభివృద్ధి కవచర మయిన సాధన సంపత్తి లభ్యమవుతూ, చురుకుగా వృద్ధిలోకి వస్తున్న ప్రాంతాల విస్తరణకుగాను ప్రాంతీయ ప్రణాళికలను తయారు చేయడానికి కూడా కేంద్రము సహాయపడుతుంది.

రాష్ట్ర రాజధాని నగరాలు, రేవుపట్టణాలు, పారిశ్రామిక కేంద్రాలు వంటి కొన్ని ఎన్నికచేసిన పట్టణ ప్రాంతాల విషయంలో సమగ్ర పథకాల తయారీకి అయే ఖర్చు నంతటినీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికు సహాయముగా ఇస్తుంది అని తెలిసినది. ఇప్పుడు నాలుగవ ప్రణాళికాకాలంలో ఈ పనులు పూర్తయ్యేటట్లు ఉంచి శ్రద్ధాంజలి సమర్పించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వెంట ఈ సంప్రదింపులందు విదేశవ్యవహారాల మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ ప్రధాని కార్యదర్శి ఎల్. కె. ఝా విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి త్రిలోకనాథ్ కౌల్ హాజరయినారు.

సోవియట్ అధికారులలో విదేశాంగ మంత్రి ఆండ్రి గ్రోమికో విదేశ వాణిజ్య మంత్రి నికోలాయ్ పాట్రోలిచెవ్ విదేశ ఆర్థిక వ్యవహారాల కమిటీ చేయిర్మెన్ నెమైవ్ స్కాన్ లోక్ కలరు

పరిపంచ సమస్యలపై సోవియట్ నాయకులతో చర్చలు ప్రారంభం

మాస్కో, జులై 18

భారత ప్రధాని ఇందిరాగాంధి నేడు క్రెమ్లిన్‌లో సోవియట్ ప్రభుత్వ నాయకులతో చర్చలు ప్రారంభించారు.

వియత్నామ్ సమస్యపై త్వరలో జెనీవా రాజ్యాల సమావేశాన్ని ఏర్పరచాలని కోరుతున్న శ్రీమతి గాంధి సోవియట్ ప్రధాని అలెక్సి కోసిగిన్ అతని ప్రతినిధి వర్గముతో సమాలోచనలు సాగించారు. ఈ సంప్రదింపుల దు వియత్నాం సమస్యేకాక సోవియట్ ఇండోనేషియా మలేషియా వ్యవహారాలు కాంబోడియా ఒప్పందం అమలు వగైరా అంశాలు ఈ చర్చలకు ఉపక్రమించే ముందు భారత ప్రధాని రెడ్ స్క్వేర్‌లోని లెనిన్ సమాధి వద్దకు వెళ్ళి పుష్పగుచ్ఛాన్ని ఉంచి శ్రద్ధాంజలి సమర్పించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వెంట ఈ సంప్రదింపులందు విదేశవ్యవహారాల మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ ప్రధాని కార్యదర్శి ఎల్. కె. ఝా విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి త్రిలోకనాథ్ కౌల్ హాజరయినారు.

సోవియట్ అధికారులలో విదేశాంగ మంత్రి ఆండ్రి గ్రోమికో విదేశ వాణిజ్య మంత్రి నికోలాయ్ పాట్రోలిచెవ్ విదేశ ఆర్థిక వ్యవహారాల కమిటీ చేయిర్మెన్ నెమైవ్ స్కాన్ లోక్ కలరు

ఒకేకాన్పులో 7 గురు పిల్లలు

రాజేపల్లి, జులై 18

గత ఆదివారం బోధన్ జిల్లాలోని లాఖగామంలో ఒక స్త్రీ ఏడుగురు శిశువులకన్నది ఈ శిశువులలో ఐదుగురు మగపిల్లలు ఇద్దరు ఆడ పిల్లలు తల్లీపిల్లలు క్షేమంగా ఉన్నారు.

....

రు. 21 కోట్ల కంటెన తైలాల దిగుమతి

న్యూఢిల్లీ, జులై 18

రు. 21 కోట్ల విలువగల కంటెన తైలాల దిగుమతికి పెట్రోలియము కెమికల్స్ మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసింది ఈ దిగుమతులు 8 లేదా 9 నెలలవరకు మన దేశానికి సరిపోతాయి.

లారీని ఆపి మామిడి కాయల దోపిడి

హైదరాబాద్, జులై 18

రాయదుర్గానికు చెందిన కడపకుమామిడి కాయలను తీసుకొని వెళ్లుతున్న లారీని నిన్న పదిమంది దుండగులు ఆపి లారీ డ్రైవరుకు కొట్టి రు. 200 విలువచేసే మామిడి కాయలను దోచుకున్నారు. లారీ అతనివద్దగల రు. 865 నగదును గూడా లాగుకున్నారు.

ఈలారీలో ప్రయాణిస్తున్న రామన్న అనువతనిని వీరు లాగుకొని వెళ్లారని అతనివద్ద కొంత నగదు లేదని తెలుస్తున్నది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు శీఘ్రంగా అమలుపరచవలసిన ఆవశ్యకత

డా. జాక్ లిప్స్ నివేదికలో విశేషాలు

న్యూఢిల్లీ, జులై 18

గర్భనిరోధక సాధనం "లూప్"ను కనుగొనిన డా. జాక్ లిప్స్ కుటుంబ నియంత్రణ కార్యక్రమంపై సలహాలు ఇవ్వవలసిందిగా భారతప్రభుత్వం కోరగా ఇరు మిత్రం అయిన దేశంలో పర్యటించి ప్రభుత్వానికి నివేదిక ఒకటి సమర్పించారు. వచ్చే సంవత్సరాలలో గాకుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని పెద్దఎత్తున అమలు పరచాలనీ విశాల కుటుంబాల సంక్షేమం దృష్ట్యా మొత్తం దేశం దృష్ట్యా ఆరోగ్యాన్ని పెరుగుదలను అరికట్టడం అత్యవసరమని ఇందుకు పెనువెంటనే కృషి ప్రారంభించాలనీ డా. లిప్స్ తమ నివేదికలో తెలియజేశారు. వచ్చే పదిసంవత్సరాలలో భారతదేశం జనాభా మరో 20 కోట్లు పెరిగితే వీరి పోషణభారం వహించడం భారం దేశానికి కాని కాని మిత్రదేశాలకు కాని సాధ్యమయ్యే విషయం కాదు.

గర్భనిరోధక లూప్‌ను ఎక్కువగా వాడకంలోకి తీసుకొని రావడానికి వచ్చే రెండు సంవత్సరాలలోనూ శిక్షణ పొందిన నర్సులు 1963 నుంచి చేయగా దీనిపం ఒక కోటిమంది స్త్రీలు వీటిని జాబేలా చేయాలన్న లక్ష్యము సాధించాలనీ ఆయన విశ్వాస పడినారు. ఇలా జరిగితే దేశంలో జననాల సంఖ్య తగ్గిన ఫలితంగా 1969 నాటికి తలసరి ఆదాయం పెరిగే అవకాశం ఉంటుంది

ఆయన అభిప్రాయపడినారు దేశంలో వివిధ ప్రాంతాలలో అనుసరిస్తున్న, వైద్యశాలలు, ఆరోగ్య కేంద్రాల నిర్మాణంలో లూప్‌ను అమర్చే ఏర్పాట్లు చేయాలనీ కుటుంబ సౌకర్యాలను గురించి విస్తృతస్థాయిలో ప్రచారం గురించి ఇంకా ఎక్కువగా ప్రచారము చేయాలనీ డా. లిప్స్ సూచించారు. కుటుంబ నియంత్రణకు సంబంధించిన విషయాలపై డాక్యుమెంటరీ చిత్రాలు శాస్త్రీయ చిత్రాలూ తీయవలసి అవసరం ఎంతయినా ఉన్నదనీ డా. లిప్స్ తన నివేదికలో తెలియజేశారు, ఒక వంక ఉత్పత్తులకూ, మరొకవంక ప్రజలకూ అవసరమయిన సలహాలు ఇస్తూ మార్గదర్శకంగా ఉండేందుకు గాను ప్రతిరాష్ట్రంలోనూ కుటుంబ నియంత్రణ, శిక్షణ పరిశోధన సంస్థలు నెలకొల్పాలనీ కుటుంబ నియంత్రణ గర్భనిరోధక పరికరాలు మొదలయిన అంశాలపై వచ్చిన గ్రంథాన్నీ సేకరించి ఇటువంటి సంస్థలలో చిన్న గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలనీ, ఆయన సిఫార్సు చేశారు. కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను ఎంత వరకు అమలుజరిపిందీ సమీక్షించేటకుగాను ప్రతి రాష్ట్రంలోనూ సమీక్షా విభాగాలను ఏర్పాటు చేయాలనీ కూడ ఆయన సూచించారు. ఈ రంగంలో పనిచేస్తున్న వైద్యులకూ, ఇతర వైద్య సిబ్బందికీ శిక్షణ ఇచ్చేందుకుగాను కలకత్తా, న్యూఢిల్లీ, బొంబాయి నగరాలలో ఏర్పాటయిన శిక్షణ సంస్థలలో జరిగిన కృషి ప్రశంసనీయంగా ఉన్నదనీ ఇటువంటి సంస్థలు ఒకటి రెండు దక్షిణాదిని కూడా నెలకొల్పాలనీ సూచించారు.

1వ తరగతి నగరాల విస్తరణకు సమగ్ర పథకాలు

ఖర్చు యాభైశాతం కేంద్రం సహాయంగా ఇవ్వాలని సంకల్పం

న్యూఢిల్లీ, జులై 18

1వ తరగతి నగరాల విస్తరణకు సంబంధించిన సమగ్ర పథకాలను రూపొందించవలసియున్నది. ఖర్చు యాభైశాతం రాష్ట్రప్రభుత్వాలకు సహాయముగా ఇవ్వవలసి, కేంద్రప్రభుత్వం నిర్ణయించాలనీ, పట్టణాభివృద్ధి వ్యవహారాల మంత్రిత్వశాఖ సంకల్పించింది.

త్వరితగతిగా పెరిగిపోయే పూచలనుగల రెండవ తరగతి నగరాలనూ, విశాల యాత్రాస్థలాలనూ ప్రాముఖ్యగల ఊళ్ళనూ, విశ్వవిద్యాలయాలు ఉన్న పట్టణాలనూ, యాత్రాస్థలాలు మొదలయిన ఊళ్ళనూ, సమగ్ర పథకాలు రూపొందించే జాబితాలో చేరుస్తారు మహానగరాల పరిసర ప్రదేశాల, దేశాభివృద్ధి కవచర మయిన సాధన సంపత్తి లభ్యమవుతూ, చురుకుగా వృద్ధిలోకి వస్తున్న ప్రాంతాల విస్తరణకుగాను ప్రాంతీయ ప్రణాళికలను తయారు చేయడానికి కూడా కేంద్రము సహాయపడుతుంది.

రాష్ట్ర రాజధాని నగరాలు, రేవుపట్టణాలు, పారిశ్రామిక కేంద్రాలు వంటి కొన్ని ఎన్నికచేసిన పట్టణ ప్రాంతాల విషయంలో సమగ్ర పథకాల తయారీకి అయే ఖర్చు నంతటినీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికు సహాయముగా ఇస్తుంది అని తెలిసినది. ఇప్పుడు నాలుగవ ప్రణాళికాకాలంలో ఈ పనులు పూర్తయ్యేటట్లు ఉంచి శ్రద్ధాంజలి సమర్పించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వెంట ఈ సంప్రదింపులందు విదేశవ్యవహారాల మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ ప్రధాని కార్యదర్శి ఎల్. కె. ఝా విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి త్రిలోకనాథ్ కౌల్ హాజరయినారు.

సోవియట్ అధికారులలో విదేశాంగ మంత్రి ఆండ్రి గ్రోమికో విదేశ వాణిజ్య మంత్రి నికోలాయ్ పాట్రోలిచెవ్ విదేశ ఆర్థిక వ్యవహారాల కమిటీ చేయిర్మెన్ నెమైవ్ స్కాన్ లోక్ కలరు

మాస్ సేటు గీతో నేపాల్ యువరాజు సమావేశము

పెకింగ్, జులై 18

నేపాల్ యువరాజు వీరేంద్ర వీర విక్రాంతి షాహదేవ చైనా కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షులు మావ్ సేటుంగ్ సుమారు 45 నిమిషాలు సేపు మాట్లాడారు. వీరి సమావేశంలో ప్రధాని చౌఎన్ లై ఉపదేశాంగ మంత్రి చెన్ యీ పాల్గొన్నారు. నేపాల్ వైపున యువరాణి పెకింగులోని నేపాల్ రాయబారి ఆర్ సుబ్బా పాల్గొన్నారు. ఈ సమావేశములోనే నేపాలుకు నీడుగుర మిలియన్ పౌండ్ స్టెర్లింగుల ఋణాన్ని [illegible] సంవత్సరాలలో [illegible] చైనా ఇవ్వడానికి నిర్ణయించింది.

ఖరీదైన సమస్యలు అవసరాల పట్ల అవగాహన

తమవిదేశ పర్యటనగూర్చి కేంద్ర ఆర్థిక మంత్రి వివరణ

న్యూఢిల్లీ, జులై 18

ఐరోపాలోని భారతదేశపు రాయబార దేశాలు రూపొందిస్తున్నవి భారతదేశానికి ఇవ్వే సహాయాన్ని గూర్చి తాము ఇటీవలి పర్యటనలో జరిపిన సంప్రదింపుల గూర్చి కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు పార్లమెంటు సభ్యులకు వివరించారు.

శ్రీ చౌధురి బ్రహ్మానంద్ రెడ్డి హోమ్ సెక్రటరీ ఇటలీలకు వెళ్ళి వచ్చారు. ఈరెండు దేశాలలో భారతదేశం పట్ల స్నేహపూర్వక భావం భారతదేశపు సమస్యలపట్ల అవగాహన కాన్పించింది. భారతదేశం కనుక అవసరమైన విధముగా ఈ దేశాలనుండి ముడిసరుకులు విడిభాగాలు దిగుమతి చేసుకొనేందుకు వీలుగా ఋణసౌకర్యం ఉండాలని వీరు కోరారు. భారత అవసరాల పట్ల ఈ దేశాలు అన్నీ సానుభూతిని ప్రదర్శించాయి.

బొంబాయిలో భారీ వర్షాలు ప్రారంభం

బొంబాయి, జులై 18

బొంబాయి నగరానికి నిటిసరఫరాచేసే తాన్సా వైతరణ చెర్వుల పరివాహక ప్రాంతాలలో భారీ వర్షాలు కురవడం నేడు ప్రారంభమైంది.

ఈ వర్షాలు వైతరణ ప్రాంతంలో మధ్యాహ్నం రెండు గంటల నుండి, తాన్సా ప్రాంతంలో 2-30 నుండి ప్రారంభమైనవి.

రెండు జిల్లాల నుండి నీటి ఎద్దడికి గురి అవుతున్న బొంబాయి ప్రజలకు ఈ వర్షాలు ఉపశమనాన్ని కలిగిస్తున్నాయి.

మహారాష్ట్రకు గోధుమ, మిలోలు

బొంబాయి, జులై 18

కేంద్ర ప్రభుత్వం 118 వేలటన్నుల గోధుమను, లక్ష టన్నుల మిలోను మహారాష్ట్రకు జులై వెలయి అలాట్ చేసింది. కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఈ సమాచారాన్ని నేడు పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

మహారాష్ట్ర ప్రశ్నోత్తరాలు:

సంగీత, నాటక అకాడమీ ప్రచురణలు: వైద్యులకు సహాయం నిలిపివేత

హైదరాబాదు, జులై 18

నేడు శాసనసభలో పరిశ్రమల మంత్రి డా. యం. చెన్నారెడ్డి ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ భారీ పరిశ్రమోద్యోగ బోర్డు వ్యవహారాలను విచారించడానికి నియమించబడిన కమిటీ ఇంకనూ తన నివేదికను సమర్పించలేదని చెప్పారు

శ్రీ ఎ. పర్వేశ్వరరావు శ్రీ సత్యనారాయణ పైప్రశ్న అడిగారు. వీరు అడిగిన మరో ప్రశ్నకు సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ పి.వి.జి. రాజు సమాధానమిస్తూ అంగ్లంలోకి కొన్ని అనువదించిన పేరున పద్యాల సేకరణ, ప్రచురణ సాహిత్య అకాడమీ దాదాపు పూర్తి చేసినదని చెప్పారు.

మరో ప్రశ్నకు సమాధానమిస్తూ "నృత్య రత్నావళి" ని తెలుగులోకి అనువదించిన తలాత్ శ్రీ కళ్లపల్లి అనంతకృష్ణశర్మ ప్రస్తుతం పరిశీలిస్తున్నారనీ, అతనితో ఆ గ్రంథం ప్రచురించబడగలదని చెప్పారు.

శ్రీ నటరాజ రామకృష్ణ రచించిన గ్రంథం "దక్షిణదేశంలో నృత్యకళల చరిత్ర" కు సంగీత-నాటక అకాడమీ 2 వేల రూపాయల గ్రాంటు ఇచ్చినదని మంత్రి చెప్పారు.

కీర్తిశేషులయిన కళాకారులు సజీవులయిన కళాకారుల జీవిత విశేషాలను గురించి సమాచారం సేకరించబడినదనీ ఈగ్రంథం ప్రథమ సంపుటి ప్రచురించబడగలదని దాదాపు 50 వేల రూపాయలు మంజూరు చేసినట్టు శ్రీ పి.వి.జి. చెప్పారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య కు ఆరోగ్యశాఖామంత్రి శ్రీ కోదండరామ ప్రసాద్ సమాధానమిస్తూ గ్రామాల్లో ప్రాక్టీసుచేస్తున్న వైద్యులకు హోమియోపాథిక్ డాక్టర్లకు ప్రభుత్వం 1968 వరకు సహాయంగా డబ్బు మంజూరు చేసిందనీ అయితే వైద్యులు గ్రామాలలో ప్రాక్టీసు చేయడంలేదని తెలిసిన తర్వాత సహాయంగా డబ్బుమంజూరుచేయడం నిలిపివేసినట్టు చెప్పారు.

శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ కు మంత్రి సమాధానమిస్తూ కరీంనగర్ వరంగల్ వైద్య కళాశాలలకు నిధుల కొరతవలన స్వాధీనం చేసుకోవడం జరిగినదని చెప్పారు.

శ్రీ వేమన్యకు ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి గుంటూరు జిల్లాలోని పెద్దకొత్తపల్లిలో పనిచేస్తున్న హరిజనులను కాపులనుండి కుంచినిరు తీసుకోవడం లేదని చెప్పారు.

అయితే హరిజనులకు పోలీసుల సంరక్షణ కల్పించబడినట్టు ముఖ్యమంత్రి చెల్లడించారు.

ప్రతిపాదనలు: సభాసమావేశం వాయిదా

హైదరాబాదు, జులై 18

ఆంధ్రశాసనసభ సమావేశాలు నేటితో ముగిశాయి.

ఆఖరిరోజు సమావేశములో మయి నూరుకు చెందిన అధికారుల భూమిని అప్పగించుటకు సంబంధించిన బిల్లునూ ప్రవేశపెట్టుటకు శాసనసభ ఇన్స్

శాసనసభా సమావేశం:

ఒక్క రోజు పదిహేను కాంటెస్టెడ్ తీర్మానాలు

హైదరాబాద్, జూలై 18

నిన్న జరిగిన శాసనసభలో వివిధ దృష్టికోణాలు వ్యక్తపరచే తీర్మానాలు పదిహేను ప్రతిపాదించబడ్డాయి

శ్రీ పులి సత్యన్న తీర్మానానికి జవాబుగా 8 వ తరగతి విద్యార్థులకు రెండు పరీక్షలు జరిపే ప్రశ్నపత్రాలు అయి చిస్తున్నామని విద్యా మంత్రి శ్రీ జలగం వెంకట్రావు అన్నారు. పబ్లిక్ పరీక్షలలో చాలా మంది తప్పిపోయారని ఆయన అన్నారు.

ఉద్యోగాన్వేషణలోవున్న విద్యార్థులకు, సాంకేతిక కళాశాలలో సీట్లలో నము ప్రయత్నించే విద్యార్థులకు వర్తి ఫికేట్లు టూరిస్టు వీసాలు వంటి విషయంలో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం విషయముపై శ్రీ ఎ. పరమేశ్వరరావు, శ్రీ టి.కె.ఆర్. శర్మ ప్రతిపాదించిన తీర్మానానికి సమాధానం చెబుతూ ఆ అధికారాన్ని కళాశాల ప్రిన్సిపాల్స్‌లకు, శాఖల అధికారులకు, లెక్చరర్లకు, ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్లకు, మున్సిపల్ కౌన్సిల్ చైర్మన్లకు, జిల్లా పరిషత్ చైర్మన్‌లకు వంటివారు తమ తమ అధ్యక్షులకు ఇచ్చే విషయమై పరిశీలన జరుగుతున్నదని ఆయన అన్నారు.

రోదసి పరిశోధనకు నియమావళి

ఆంధ్ర గడ్డులెర్గు సూచన

జనీవా, జూలై 18

రోదసి పరిశోధకు కొన్నినియమాలేర్పరచి ఇదే రాజకీయాలు ఆరంగానికి ఒప్పించకుండా చూడాలని అమెరికా సూచించింది.

రోదసిని శాంతి కార్యాలకే వినియోగించాలనే సోవియట్ ప్రతిపాదన లక్ష్యాన్ని సమితి పరిశీలించి చర్చిస్తున్నది. ఈ చర్చల సందర్భంలో ప్రసంగిస్తూ అమెరికా ప్రతినిధి ఆర్థర్ గోల్డుబెర్గు సూచన చేశారు.

శాసన మండలికి యం. ఆనందం, ముత్తారెడ్డి గార్ల ఎన్నిక

వరంగల్, జూలై 18

తెలంగాణా గ్రాడ్యుయేట్ల నియోజకవర్గం నుండి తూర్పు తెలంగాణా ఉపాధ్యాయుల నియోజకవర్గం నుండి శ్రీ యం. ఆనందం శ్రీ జి. ముత్తారెడ్డి ఉపఎన్నికలలో అధిక ప్రజల శాసనమండలికి ఎన్నికయ్యారు.

జూలై 10న పోలింగు జరిగింది. ఫలితాలు నిన్న వెలువడినాయి

తెలంగాణా గ్రాడ్యుయేట్ల నియోజకవర్గం నుండి పలువురు అభ్యర్థులు పోటీచేశారు. ప్రస్తుతం శ్రీ యం. ఆనందం శాసన మండలి వైస్ చైర్మన్.

శ్రీ జి. ముత్తారెడ్డి ప్రత్యర్థి శ్రీ సి. రామారావును ఓడించారు

భారత ఆఫ్ఘన్ దేశాల మధ్య సహకార అభివృద్ధి

ఆఫ్ఘన్ ప్రభుత్వ ఆరోగ్య శాఖ మంత్రి ప్రకటన

కాబూల్, జూలై 8

భారత ఆఫ్ఘనిస్తాన్ దేశాల మధ్య సహకారం సన్నిహిత సంబంధాలు పెంపొందించుటకు ఆఫ్ఘనిస్తాన్ ప్రభుత్వ ఆరోగ్యశాఖమంత్రి అబ్దుల్ నోర్జాయ్ ప్రకటించారు. కాబూల్‌లో మరు పడకలుగల ఆసుపత్రి నిర్మాణానికి ఉపరాష్ట్రపతి జాకీర్ హుసేన్ ఇచ్చిన కంకస్థాపన ఉత్సవం సందర్భంగా ప్రసంగిస్తూ కుమారి నోర్జాయ్ రాశారు. భారత ఆఫ్ఘన్ దేశాలమధ్య సాంస్కృతిక సంబంధాలు పర్యవసాయనీ ఈ ఉభయ దేశాలమధ్య స్నేహపూర్వక సంబంధాలు ప్రకటముగా దృఢతరం అవుతూవస్తాయనీ భారత ఆఫ్ఘన్ దేశాలమధ్య పెంపొందిన స్నేహానికి ఈ వైద్యశాల ఒక శాశ్వత చిహ్నంగా ఉండగలదని అన్నారు.

బొంబాయిలో వర్షాలను కురిపించడానికి ప్రయోగాలు

అరుగుతాయని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన

బొంబాయి, జూలై 18

బొంబాయికై మేఘాలనుప్రేరేపించి వర్షాలను కురిపించుటకు ప్రయోగాలు జరుగుతాయని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి.పి. నాయక్ నేడు తెలిపారు.

వర్షాలు, మేఘాలు శాస్త్ర పరిశోధనాయాగాలు జరిపిన డాక్టర్ కె. ఆర్. విశ్వనాథ్ పూనాలోని కొన్ని వరణాధారిత రెడ్డి డాక్టర్ వి రమణమూర్తి ఈ ప్రయోగాలను నిర్వహిస్తారు

ఆంధ్రమాస పంచాంగము
ఆషాఢ కృష్ణ ఏకాదశి
సా 5.55 కృత్తిక సా 5.31
ఉదయ 6.5 వరకు
మరుత్రయ ఏకాదశి
(శాలివాహనశకము: 28-4 1888)
14-7-1966 గురువారము

గోలకొండపత్రిక

రోజు వారి పత్రిక

ఆదివారం జూలై 4 గురువారం

బక్షి గులాం మహమ్మద్ రాజకీయాలు

బక్షి గులాం మహమ్మదు-వీరి నింకా దేశం మరచి వుండదు.

షేక్ అబ్దుల్లా అరెస్టు తరువాత జమ్మూ-కాశ్మీర్ ప్రభుత్వ పారథిగా పనిచేశారు. వీరి హయాంలోనే జమ్మూ-కాశ్మీర్ రాజ్యాంగరీత్యా భారత దేశాంతర్భాగంగా ప్రకటించబడింది. షేక్ అబ్దుల్లా వాయకత్వాన ఏర్పడిన జాతీయ సంఘటనను రద్దుచేసి కొని, వీరు తమ అనుయాయులతో కాంగ్రెసులో చేరారు.

కాశ్మీరు ప్రజల "అదృష్ట" మేమో గాని, అచ్చట ఎన్ని మంత్రివర్గాలు మారినా, వారి జీవన ప్రమాణంమాత్రం పెరుగలేదు. అత్యధిక సంఖ్యాకులు దారిద్ర్యాన్ని అనుభవిస్తూనే ఉన్నారు.

బక్షి గులాం మహమ్మదు తమ పదవీకాలంలో పెద్ద యెత్తున అవినీతికి పాల్పడినటులు కుప్పలు తెప్పలుగా భారత ప్రభుత్వానికి ఫిర్యాదు అందటంచేత, వీరిని మంత్రి వర్గం నుంచి తొలగించి, అవినీతిపరులపై విచారణ జరుపవలసి వచ్చింది.

అప్పటి ఢిల్లీ ప్రభుత్వం వీరిని మర్యాదగాచూస్తూ, అవినీతి నేరాలకు విశేష ప్రచారం జరుగకుండా జాగ్రత్త పడినది తిరుగుబాటు కారితో పాటు కాంగ్రెసు పార్టీ మెంబరు పత్రులు కూడా భావి చారు

ఫిర్యాదులపై జరిగే విచారణ తమ నేమి చేయలేనని తేలన కిల్వాత్ వీరు తమ అధికార వ్యామోహాన్ని ప్రదర్శించ ప్రారంభించారు.

జమ్మూ-కాశ్మీర్ జాతీయ సంఘటనకు ప్రాణప్రతిష్ఠచేస్తామని ప్రకటించారు. ఈ రూపములో తిరిగి తన ముఠాను కూడగట్టదలచారు. ఇంతటితో ఆగిపోకుండా సిబిఐ దర్యాప్తులో పడి పోకుండా ఉండగలిగేట్లు ఢిల్లీ స్థితి దేశంలో ప్రస్తుతి పొరుపకూ. రాజ్యాంగం అమలు తీరే పరిధిలో ప్రభుత్వ కార్యకలాపాలను వ్యతిరేకించి పాల్పడ్డారు. ఇదుకు తమ పార్టీనుండి కూడా నెలకొల్పకోదచ్చు.

బక్షి మరొకడుగు ముందుకు వేశారు జమ్మూ-కాశ్మీరు ప్రభుత్వం స్వయం నిర్ణయ హక్కుకు వ్యాసి వారు కోరితే జమ్మూ - కాశ్మీరు స్వతంత్ర దేశంగా వ్యవహరించాలని కోరే షేక్ అబ్దుల్లాను, వారి అనుచరులను విడుదల చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

ఈ విధంగా తమ పార్టీ వీరి సద్దుతుపు పొందచూస్తున్నారు.

లోగడ తమ వాయకత్వాన జమ్మూ - కాశ్మీర్ ప్రభుత్వం అనుసరించిన విధానాలపై ఇప్పటి ముఖ్యమంత్రి సాదిక్ కూడా ఎనుసరిస్తున్నారు. సాదిక్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఇంత వరకూ వీరు విమర్శించిన సందర్భం కూడా లేదు.

అయినప్పటికీ ప్రతిపక్ష పార్టీని నిర్మించాలన్న తలంపు వీరికి ఆకస్మికంగా కలిగింది కనుకే ఇందులో ఏదో స్వార్థము ఇమిడి ఉన్నదని అనుమానించవలసి వస్తున్నది.

రాష్ట్ర జనరలు ఎన్నికలలో సాదిక్ వర్గాన్ని ఓడించుటకు విలుగా వీరు జాతీయ సంఘటనను పునరుజ్జీవితమైన సంస్థగా పనిచేయనున్నారని భావించవలసి వస్తున్నది.

ఇంతవరకూ కాశ్మీరు భారత దేశాంతర్భాగమని చెప్పిన వీరు, ఇందుకు వ్యతిరేకులైన షేక్ అబ్దుల్లాను తమ పార్టీలోనికి ఆహ్వానించటం కూడా ఇందుకనుగుణంగానే ఉన్నది. అది పూర్తిగా అవకాశవాద రాజకీయపుటెత్తు.

గత సెప్టెంబరు నుండి జమ్మూ-కాశ్మీరు పరిస్థితి సంతృప్తికరంగా లేదు. ఇప్పటికీ పాకిస్తాన్ ఏజంట్లు పెద్దయెత్తు కాకపోయినా కల్లోలం రేపుతున్నవి జాడలున్నాయి.

దేశరక్షణ దృష్ట్యా ఐక్యంగా, జాగరూకతతో వ్యవహరించవలసిన జమ్మూ-కాశ్మీర్‌లో అధికారంకొరకు జరిపే అవకాశవాద రాజకీయాలను అనుమతించటం ఎంత వరకు శ్రేయస్కరం? ఈ విషయాన్ని కేంద్రం సాకల్యంగా పరిశీలించవలసి వుంటుంది.

రాజ్యాంగం ఇస్తున్న అవకాశాల మేరకు, వీరు స్వేచ్ఛగా ఏనిచేసే అవకాశాలు ఇవ్వవలసి ఉంటుంది; వీరి కార్యకలాపాలు ఈ పరిధిలో సాగినంతవరకు నిషేధించే వీలుండదు

పరిణామాస్థిమితత్వం ప్రదర్శించడం కాక, విరి పార్టీ అధికార వ్యామోహంతో పనిచేసే అవకాశాలు న్నాయి కనుకే ప్రభుత్వం జాగరూకతతో వీరి కార్యకలాపాలను పరిశీలించవలసి వుంటుంది

వియత్నాం శాంతి

భారత సూచనలపై చెన్ యీ తీవ్ర విమర్శ

పీకింగ్, జూలై 18

భారత దేశం, అమెరికా రష్యాలతో కలసి పని చేస్తున్నదని రైనా విదేశాంగ మంత్రి మార్షల్ చెన్ యీ అన్నారు.

ఉత్తర కొరియావారు ఏర్పరచిన విందులో ప్రసంగిస్తూ భారత ప్రధాని సూచించిన వియత్నాం శాంతిపథకాన్ని తోసిపుచ్చారు. వియత్నాం సాకల్యతముగా అమెరికా ప్రక్రమణకింద ఉండటానికే భారత ప్రధాని సూచనలు తోడ్పడతాయని చెన్ యీ అన్నారు

విద్రోహపట్టు అమెరికా వియత్నాములో కాంబుల వర్షాన్ని కురిపిస్తుంటే నిరంతరం శాంతి జపం చేసేవారంతా మరొకపారి విశ్వంభించారని అన్నారు.

అమెరికా, రష్యా భారత దేశాల వాయుకుల విమాన దాడుల ద్వారా శాంతి సంప్రదింపులు సాగేట్లు చూడాలని భావిస్తున్నారన్న విషయం బట్టబయలైనదని విమర్శించారు.

భారత సూచన తెలుపుటంటివని ప్రశ్నించి పరకులు లేకుండా సంప్రదింపులన్న అమెరికా సూచనల కార్యన్ కాపీ అన్నారు మార్షల్ చెన్ యీ.

ఈసూచనలు వియత్నాం సాకల్యతముగా అమెరికా ప్రక్రమణలో ఉంచుటకూ దాని స్థిరత్వాన్ని సుస్థిరం కావటానికేమో తమే తోడ్పడతాయన్నారు

...

మచిలీపట్టణంలో భారీ వర్షం

మచిలీపట్టణం, జూలై 18

గత 20 రోజుల నుండి వర్షాలులేని మచిలీపట్టణంలో గత రాత్రి భారీగా వర్షం పడింది నేడు గూడా ఆకాశము మేఘావృతమై అగపడడపాటలులు పడ్డాయి

వియత్నాం నామంలో శాంతిసమస్య

సోవియట్ యూనియన్ తన మాటలను ఆచరణలో చూపాలని గోల్డ్‌బర్గ్ నవాలు

జెనీవా, జూలై 18

వియత్నామ్‌లో శాంతిని గురించి సోవియట్ యూనియన్ జారు చెబుతున్న మాటలను ఆచరణలో పెట్టి చూపవలసిందిగా సమితిలో అమెరికా ప్రతినిధి ఆర్థర్ గోల్డుబర్గు ఇటీవల కోరారు.

సమితి ఆర్థిక, సాంఘిక సంఘంలో సోవియట్ ప్రతినిధి చేసిన ప్రసంగంలో వియత్నామ్‌లో అమెరికన్ దురాక్రమణ ఆంటూచేసిన ఆరోపణలకు జవాబు చెబుతూ శ్రీ గోల్డుబర్గు ఈ వివరాలు కనిపెట్టారు.

ఈ ఆర్థిక సాంఘిక సంఘం రాజకీయాలు చర్చించవలసిన వేదిక కాదని జ్ఞాపకంచేస్తూ, అందుకు తగిన భూమికలో సంఘంలో వియత్నామ్ సమస్యను చర్చించటానికి సోవియట్ యూనియన్ ఆత్యంతరం చెప్పి అవరోధము కల్పించిన విషయం జ్ఞాపకం చేశారు. గత జనవరిలో ఈ విషయాన్ని భద్రతా సంఘంఎజెండాలో చేర్చించటానికి అమెరికా ప్రయత్నించగా సోవియట్ యూనియన్ అడ్డుపడింది

వియత్నామ్ సమస్యకు నిర్ణయించిన పూర్వపు జెనీవా ఒప్పందాలకు పునః పాలన ప్రతిష్ఠ చేయటానికి, జెనీవా సమావేశం తిరిగి సమర్థవంతుల హోదాలో బ్రిటన్‌తో కలిసి ఏర్పాటు చేయటానికి సోవియట్ యూనియన్ ఎందుకు సిద్ధపడటం లేదని కూడా ఆయన అడిగారు

సోవియట్ ప్రతినిధి వియత్నాంలో కాంబుల దాడులను గురించి ప్రస్తావించారని అంటూ శ్రీ గోల్డుబర్గు ఇట్లా చెప్పారు. "మాకు సంబంధించినంత వరకు కాంబులదాడులు, దొంగదాడులు, హత్యలూ, దౌర్జన్యాలు, అందరికీ అన్నీ రకాల హింసాకాండ నిలిచిపోవాలని కోరుకున్నాము.

"నిలిచిపోవలసింది కాంబుల దాడి మాత్రమే కాదు. మొత్తం యుద్ధము నిలిచిపోవాలి. హత్యాకాండ నిలిచిపోవాలి; కాంబుల దాడి మాత్రమే కాదు."

"సోవియట్ యూనియన్ చెబుతున్న ఈ కాంబులదాడులవల్ల కంటె హత్యాకాండవల్లనే యెంతో మంది ఎక్కువగా ప్రాణాలు కోల్పోయారు" అన్నారు శ్రీ గోల్డుబర్గు.

వియత్నాం వ్యవహారములో అమెరికా అధికారాన్ని, లక్ష్యాలను పునరుద్ఘాటిస్తూ శ్రీ గోల్డుబర్గు అన్నారు:

"వియత్నామ్ ప్రజలను మార్చాలనిగాని, కమ్యూనిస్టులనుగాని, గాయపరచాలని గాని మా కోరిక కాదు. దక్షిణ వియత్నామ్‌ను పాశ్చాత్య సైనిక సంధుల్లో శాశ్వతంగా ఇరికించాలని మేము చూడటము లేదు. దక్షిణ వియత్నామ్‌లో శాశ్వత మిలటరీస్థావరాలు మాకు అవసరము లేదు.

"మాకు ఒకేఒక లక్ష్యము వున్నది. దక్షిణ వియత్నామ్ ప్రజలు వారిపై ఉత్తరాదివారు జరుపుతున్న దురాక్రమణ నెగ్గకుండా ఎదుర్కొని కట్టించటంలో ఎలా తోడ్పడటమే మా లక్ష్యం. వారి భవిష్యత్తు మరొకరు రూపొందించుటానికి సమితి ప్రజల కోసమే ఇస్తున్న వారినాక్కు వారికి వదిలివేయటమే మా లక్ష్యం. మాకు మరొక లక్ష్యం లేదు."

వియత్నాం శాంతికి భారత ప్రధాని సూచనలు

సీటికి బ్రిటన్, ఆస్ట్రేలియాల మద్దతు

లండన్, జూలై 18

వియత్నాంలో శాంతి సాధనకు భారత ప్రధాని చేసిన సూచనలను బ్రిటన్ ప్రధాని విల్సన్, ఆస్ట్రేలియా ప్రధాని హెరాల్డ్‌హోల్టులు జరిపిన చర్చలు శామన్వయ వ్యవహారాలమంత్రి ఆర్థర్ బాటమ్‌లీ వెల్లడించారు.

సత్వరం పరిష్కారం కావలసిన సమస్యగా దానిని బ్రిటన్ ప్రభుత్వం భావిస్తున్నదని కూడా బాటమ్‌లీ చెప్పారు.

భారత ప్రధాని సూచనలు ప్రకటించిన తర్వాత శామన్వయశాఖలో మాట్లాడుతూ, బ్రిటన్ ప్రధాని సంప్రదింపులకుముందు యుద్ధ విరమణ జరుగాలని శాము పరకు విధించమని చెప్పారు.

వియత్నాం శాంతికి భారత ప్రధాని సూచనలు

సీటికి బ్రిటన్, ఆస్ట్రేలియాల మద్దతు

లండన్, జూలై 18

వియత్నాంలో శాంతి సాధనకు భారత ప్రధాని చేసిన సూచనలను బ్రిటన్ ప్రధాని విల్సన్, ఆస్ట్రేలియా ప్రధాని హెరాల్డ్‌హోల్టులు జరిపిన చర్చలు శామన్వయ వ్యవహారాలమంత్రి ఆర్థర్ బాటమ్‌లీ వెల్లడించారు.

సత్వరం పరిష్కారం కావలసిన సమస్యగా దానిని బ్రిటన్ ప్రభుత్వం భావిస్తున్నదని కూడా బాటమ్‌లీ చెప్పారు.

భారత ప్రధాని సూచనలు ప్రకటించిన తర్వాత శామన్వయశాఖలో మాట్లాడుతూ, బ్రిటన్ ప్రధాని సంప్రదింపులకుముందు యుద్ధ విరమణ జరుగాలని శాము పరకు విధించమని చెప్పారు.

కాంగ్రెసును ఓడించుటకు ఐక్యసంఘటన

నిర్మించాలని ఫార్వర్డు బ్లాకు సూచన

కొత్తఢిల్లీ, జూలై 18

వచ్చే జనరల్ ఎన్నికలలో కాంగ్రెసును ఓడించుటకు కాంగ్రెసేతర పక్షాల ఐక్య సంఘటనను నిర్మించుటకు ఫార్వర్డు బ్లాకు నిశ్చయించినది.

పార్టీ జనరల్ కౌన్సిల్ సమావేశం జూలై 9వ తేదీనుండి చర్చలు జరిపింది. ఈ సమావేశములో అమోదించిన తీర్మానములో, ఐక్యసంఘటన నిర్మాణానికి కనీస కార్యక్రమం ప్రాతిపదికగా ఉండాలని పేర్కొన్నారు

ఈ ఎన్నికలలో ఒకే సీటుకు పలువురు పోటీచేయకూడదు. ముఖాముఖి కాంగ్రెసుతో పోటీపడేట్లు చూడాలనీ కాంగ్రెసును ఓడించి దాని అవినీతికర పాలనకు స్వస్తి చెప్పాలనీ తీర్మానం సూచిస్తున్నది.

ఫార్వర్డు బ్లాకు కార్యదర్శి శ్రీ హేమంత కుమార్ బసూ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ ప్రతిపక్ష ఐక్య సంఘటన ఏర్పడటానికి తన ఆకాంక్షలు పలురాష్ట్రాలలో ఉన్నాయని అన్నారు

భారత్ ఎలక్ట్రానిక్స్

బెంగ్లూరు, జూలై 18

పదిహేను రోజులనుండి కొనసాగుతున్న లాకౌటును ఎత్తివేసిన తరువాత బెంగ్లూరులోని భారత్ ఎలక్ట్రానిక్స్ చేటి నుండి తిరిగి పని ప్రారంభించింది ఈ లాకౌటు జూను 24 వ తేదీన ప్రకటింపబడింది.

విశాఖలో నేడు ఉక్కు ఫ్యాక్టరీ

నెలకొల్పాలని శాసనమండలి అభ్యర్థన

హైదరాబాద్, జూలై 18

ఆంధ్రప్రదేశ్ పరిధిలో ఏర్పాటు అవి ప్రాయాన్ని గమనించి కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉక్కు కర్మాగారాన్ని విశాఖపట్టణంలో నెలకొల్పాలని శాసనమండలి ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది

ఈ ఖనిజ పరిశ్రమల మంత్రి డా॥ ఎమ్ చెన్నారెడ్డి పై తీర్మానం ప్రవేశపెట్టారు.

శ్రీ సోమయాజులు తీర్మానాన్ని బలపర్చుతూ కేంద్రంలోని పాయకులు ఒకపాలి హామీ ఇచ్చిన తర్వాత తిరిగి అభిప్రాయాన్ని మార్చుకోకూడదని అన్నారు

శ్రీ ప్రసాద్‌రావు (అభి.కమ్యూ) ఈ కర్మాగారం సాధనకోసం ప్రజా ఉద్యమం ప్రారంభించాలని సూచించారు.

శ్రీ వై. బి కృష్ణారావు (మిత. కమ్యూ) కేంద్రం ఆంధ్ర ప్రదేశ్‌కు న్యాయం చేయడము లేదని విమర్శించారు.

శ్రీ ఎస్. మాలకొండారెడ్డి (కాం) మాట్లాడుతూ కేంద్ర మంత్రివర్గంలో ఇద్దరు ముఖ్య అధికారులు ఉన్నారు ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం పట్ల జాప్యం కావడం ఆశ్చర్యము కలిగిస్తున్నదని అన్నారు.

ఆతర్వాత శ్రీయుతులు అన్నపూర్ణయ్య, ఎ. బోటు వ్యాసై. వి రంగారెడ్డి, ఎ జోసెఫ్. వి కొండయ్య తదితరులు కూడా ప్రసంగించారు.

కుష్ఠురోగుల సహాయానికి నిధి సేకరణ

లండన్‌లోని భారతహైకమిషన్ ఉద్యోగుల కృషి

లండన్, జూలై 8

కుష్ఠురోగులకు సహాయపడే సంఘానికి విరాళాలు సేకరించేందుకని లండన్‌లోని భారత హైకమిషన్ ఉద్యోగులు ఈనెల 8 వ తేదీన విధులలో తిరిగివారి కలను అమ్మివేశారు. ఈసంఘం పేరు "లెప్రా." లండన్‌లో కుష్ఠురోగుల సహాయానికి విరాళాలు సేకరించుచున్న ఇరవై ఒక సంఘం యునైటెడ్ కింగ్‌డమ్‌లోని మహిళల భారతీయ సంఘం, లండన్‌లో వివిధ ప్రాంతాలలో యీ విరాళాలను అమ్మేందుకు సేవకులను లండన్‌లోని కాంటిడిప్యూటీ హైకమిషనర్ శ్రీ వి.ఎస్. పాక్‌సార్ ఏర్పాటుచేశారు.

విరాళాలవ్యాపారానే "లెప్రా" డబ్బు సేకరించి కుష్ఠురోగుల సహాయానికి ఖర్చుపెడుతుంది ఇండియా వంటి దేశాలలో కుష్ఠురోగులకు సహాయపడే సంఘాలకు ఈసంఘం ధనసహాయమిస్తుంది. కుష్ఠురోగులకు ఉపకారము చేయడానికి వైద్యులనూ సేవకులనూ పంపిస్తుంది.

కవితాత్మలో తిలక్ సంస్మరణ

'ప్రాచీన-నవీన మార్గాలలో చక్కని కవిత్వం చెప్పిన సవ్యసాచి'

శ్రీపాద, శ్రీ కుందుర్తి జోహార్లు: తిలక్ పేరిట అవార్డు, స్వర్ణగంధం స్నేహ బృందం ప్రకటన

(గోలకొండ పత్రిక విశేషం)

హైదరాబాద్, జూలై 18

ప్రఖ్యాతఆధునిక కవి, కథా, నాటక రచయిత శ్రీ దేవరకొండ బాలగంగాధర తిలక్ సంస్మరణలో గత శుక్రవారం మినీథియేటర్ (రవీంద్ర భారతి) లో తిలక్ స్నేహబృందం ఆధ్వర్యాన జరిగిన సంతాప సభలో పలువురు ప్రసిద్ధకవులు, యువరచయితలు హృదయాంజలి ఘటించారు.

తిలక్ స్మృతిలో ఒక స్వర్ణగంధం ప్రకటించనున్నట్లు ఆధునిక కవిత్వానికి తిలక్ అవార్డు ఇవ్వనున్నట్లు స్నేహబృందం పక్షాన శ్రీ కేశవరావు ప్రకటించారు

తిలక్ కవిత "వసుధైక గీతం" ఆయనచిన్న భార్యాచిత్రంతోపాటు ఉన్న పటానికి పుష్పమాల వేశారు.

సుప్రసిద్ధ విమర్శకులు శ్రీ శ్రీపాద గోపాలకృష్ణమూర్తి అధ్యక్షత వహించిన ఈ సభలో తొలుత తిలక్ స్మృతిలో సభాసదులు లేచి శ్రద్ధాంజలి అర్పించడం, శ్రీ అబ్బూరిగోపాలకృష్ణ తిలక్‌కవిత "ప్రార్థన" ను పఠించారు.

శ్రీ శ్రీపాద గోపాలకృష్ణమూర్తి ఉన్నన్నిస్తూ జాతీయోద్యమం నడిచిన విధి ప్రత్యేక దృక్పథంతో కవిత్వం పారంభించిన శ్రీ తిలక్ మాటలను ప్రయోగించడములో అగ్రగణ్యుడని వర్ణించారు. తిలక్ కవిత్వానికి మూల ప్రాతిపదికలు ప్రకృతి సౌందర్యము, హృదయం మాత్రమే. ఇవే ఆయనను జీవితాంతం రచనలలో జీవింపజేశాయి. చాలామంది కవులు అనుప్రాసల లోలాహంలో ప్రాసక్రీడలతో పాఠకులను అట్టహాసంలో ప్రయత్నించారు. కొందరు సఫలురైనా ఎలాగో కాలం కలుపలేక పోయారు. కాని తిలక్ కవిత్వంలో మాటల ఆటలో కాటు అర్థంఉండేది కాదు సోదాహరణంగా కనిపించారు

శ్రీ భాషా పద్మశ్రీ

తిలక్ తన కవిత్వంలో సంస్కృత-తెలుగు-ఇంగ్లీషు పదాలను కలగలిపి పదాలు గా వాడి పద్మశ్రీ తయారు చేశారు. ఆ మాటలు ఇంపుతో అర్థం-అందం చూపి పాఠకులను ఆకట్టుకు చేశాడు. ప్రాచీన-నవీనమార్గాలలో మధురమైన కవిత్వం రచించి సవ్యసాచిగా తన ప్రతిభను చూపాడు. ఈనాటి సాహిత్య అర్థరహిత కోలాహలంలో అనిబద్ధంగానే చక్కనికవిత్వం ప్రజాకవి తిలక్ అని శ్రీపాద ఉగ్గడించారు.

ఈ ఘట్టంలో తిలక్ వెళ్ళిపోవడం తెలుగు సాహిత్యపు దురదృష్టమని శ్రీ శ్రీపాద పేర్కొంటూ ఆయన భారతదేశ దృష్టినే కాకుండా ఇతర దేశాల దృష్టిని కూడా తనసాహిత్య సృష్టితో ఆకర్షించగలిగే ప్రతిభావంతుడని కాని ఆయన అర్థకాలమరణం రెండూ అడ్డువచ్చాయని విచారం వెలిబుచ్చారు.

శ్రీ తిలక్ కవితలు చదువుతూ వచ్చి చిక్కుటూపోతాయని ఆయన తమ జీవితకాలంలో తమ రచనలపట్ల నిర్లక్ష్యం వహించారనీ, స్వయం కాని తీసుకు వెళ్ళి ఆయనను రచనలు ఇమ్మని విమర్శ ప్రస్తావని చెప్పినా ఆయన నాయి దాటవేసేవారని శ్రీ కుందుర్తి అన్నారు.

కవితాంజలి

ఆ తరువాత శ్రీ నార్ల చిరంజీవి డా॥ అరిపిరాల విశ్వం తిలక్‌స్మృతిలో స్వీయకవితలు చదివి ఏ జాతికైనా తిలక్ మహనీయుడే అని శ్లాఘించారు.

ఈ సంతాపసభకు శ్రీ కేవుంపల్లి కృష్ణశాస్త్రి శ్రీ అబ్బూరిరామకృష్ణరావు ప్రభృతి ప్రముఖ కవులు, రచయితలు విచ్చేశారు.

శ్రీ రత్నారావు తాను పాఠకునిగా తిలక్ కవిత్వంపలు ప్రేరేపితులయ్యారో వివరించారు.

